MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS•ENGINEERS•SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissions, LRS, BRS, Tax Assesments
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్య సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers,
Opp: GHMC Circle Office,
Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

HAPPY Independence DAY
క్రైమ్ THE మిర్రర్ ®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 7-11-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



# నక్షభాట కబ్జాను అడ్డుకొని సర్వే నిర్వహణ..

క్రైమ్ మిర్రర్ కథనానికి రెవెన్యూ స్పందన..



- సిమెంట్ ప్రహరీలతో కబ్జా చేసే ప్రయత్నం.
- ప్రభుత్వ ఉపాధ్యాయుడి కబ్జా పర్వం..
- దగ్గరుండి తంతు నడిపిస్తూ హల్చల్.
- చూసుకుందాం అంటూ సవాల్..
- తాను ఉద్యోగినని మరిచి గొడవకు సిద్ధం..
- రంగంలోకి మర్రిగూడ పోలీసులు..
- సర్వేలో గొడవ జరగకుండా పహారా..
- ఇప్పటికే నక్షను కబ్జా చేసి, బహుళ అంతస్తుల నిర్మాణాలు..
- ప్రభుత్వ భూమిని కాపాడుతాము- తహసీల్దార్ శ్రీనివాస్.
- చట్ట వ్యతిరేక పనులు చేస్తే చర్యలు తప్పవు - ఎస్ఐ కృష్ణారెడ్డి.

2లో



మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 5, 165 లలో గల, ప్రభుత్వ నక్షభాటను కొంతమంది కబ్జా చెయ్యడానికి ప్రయత్నం చేశారు. ఈ కబ్జా తతంగంపై గురువారం ప్రచురించిన క్రైమ్ మిర్రర్ కథనంపై, మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ స్పందించారు. వెంటనే తమ సిబ్బందితో కలిసి, నక్ష బాటను సర్వే చేయించారు.

మర్రిగూడ(క్రైమ్ మిర్రర్)



## మృత్యు రహదారులు

# నిర్లక్ష్యం ఎవరిది? బలయ్యేది ఎవరు?

ఒక్క క్షణం నిర్లక్ష్యం ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి,

ఎన్నో కుటుంబాలను అంధకారంలోకి నేడుతున్నాయి ..

ఎంతో మంది కన్నవారికి కడుపుకోతను మిగిలిస్తున్నాయి..

సంతోషంగా ప్రారంభమైన ఎన్నో ప్రయాణాలు నేడు శవయాత్రలుగా మారుతున్నాయి..

మిగతా 2లో

## మళ్లీ తుపాకీ పట్టిన సీపీ సజ్జనార్..

### థ్రిల్లింగ్‌గా ఉంటుందంటూ ట్వీట్

హైదరాబాద్ : ఎన్‌కౌంటర్ స్పెషలిస్టుగా పేరొందిన ఐఏఎస్ ఆఫీసర్ వీసీ సజ్జనార్ మళ్లీ తుపాకీ పట్టారు. ఇవాళ ఉదయం హైదరాబాద్ శివార్లలోని తెలంగాణ పోలీసు అకాడమీకి సీపీ సజ్జనార్ వెళ్లారు. హైదరాబాద్ సిటీ పోలీసు బృందంతో కలిసి ఆయన పిస్టల్‌తో షూటింగ్ ప్రాక్టీస్ చేశారు.

# సమస్యల పరిష్కారం కొరకు అవసరమైతే సమ్మె కైనా వెనకాడబోము



**మంచిర్యాల (క్రైమ్ మిర్రర్):** సింగరేణిలో కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు అవసరమైతే సమ్మె కైనా వెనకాడబోమని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కే సమ్మయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి ఎస్ కే బాజీ సైదా లు అన్నారు కార్మికుల సమస్యల పరిష్కారం కోసం గుర్తింపు సంఘం ఏఐటీయూసీ గనులపై ఆందోళనలను ప్రారంభించింది సింగరేణి కార్మికుల సమస్యల పరిష్కారానికి గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ చేస్తున్న చర్చల పట్ల యాజమాన్యం ఉదాసీన వైఖరిని అవలంబిస్తున్న కారణంగా గురువారం గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఇచ్చిన పిలుపులో భాగంగా శ్రీరాంపూర్ ఏరియాలోని అన్ని గనులు మరియు డిపార్ట్మెంట్ లపై ధర్నాలు నిర్వహించి మేనేజర్లకు వినతి పత్రాలు అందజేశారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ, చాలా రోజులుగా సింగరేణి కార్మికుల పెండింగ్ సమస్యలు పరిష్కారం కోసం యాజమాన్యం దృష్టికి పలుమార్లు తీసుకువెళ్లిన యాజమాన్యం ఉదాసీన వైఖరి అవలంబిస్తుందని యాజమాన్యం ఇప్పటికైనా వెంటనే మెడికల్ బోర్డును పాత పద్ధతిలో నిర్వహించాలని, మెడికల్ అన్ఫిట్ అయి ఉద్యోగం కోసం ఎదురు చూస్తున్న డిపెండెంట్ లకు నియామక పత్రాలను అందజేయాలని కోరామన్నారు అదేవిధంగా సింగరేణి కార్మికులకు సొంత ఇంటి పథకం అమలు చేయాలని, కార్మికులకు అలవెన్స్ లపై విధిస్తున్న ట్యాక్స్‌ను కోల్ ఇండియా మాదిరిగా యాజమాన్యమే చెల్లించాలని, మారుపేరులతో ఉద్యోగాలు చేస్తున్న వారి సమస్యలను వెంటనే పరిష్కారం చేసి, ఆ కారణంగా డిపెండెంట్ ఎంప్లాయ్మెంట్ నిరాకరించిన ఉద్యోగుల పిల్లలను ఉద్యోగాలకు అనుమతించాలన్నారు డిస్మిస్ అయిన కార్మికులకు తిరిగి ఒక అవకాశం ఇవ్వాలని, సింగరేణి యాజమాన్యం ఇటీవల ఇచ్చిన 150 మాస్టర్లు చేయాలని నిబంధన సర్కులను వెంటనే ఉపసంహరించుకోవాలని, దీర్ఘకాలికంగా పెండింగ్లో ఉన్న జూనియర్ అసిస్టెంట్ పరీక్షలను వెంటనే నిర్వహించాలని తదితర సమస్యలను పరిష్కారం చేయని యెడల భవిష్యత్తులో ఆందోళన కార్యక్రమాలను ఉధృతం చేస్తామని అవసరమైతే సమ్మె కైనా వెనకాడబోమని పై సమస్యల పరిష్కారం కొరకు 8వ తేదీన సింగరేణి వ్యాప్తంగా జీఎం కార్యాలయం ముట్టడిని పిలుపునివ్వడం జరిగిందని కార్మికులు ఈ కార్యక్రమంలో బ్రాంచ్ ఉపాధ్యక్షులు కొట్టే కిషన్ రావు, సహాయ కార్యదర్శి మోత్కూరి కొమురయ్య, సంయుక్త కార్యదర్శి రాచర్ల చంద్రమోహన్, జిఎం కమిటీ చర్చల ప్రతినిధులు బద్రి బుచ్చయ్య, అడ్డు శ్రీనివాస్, ఫిట్ కార్యదర్శిలు దాడి రాజయ్య, మురళి చౌదరి, మారుపల్లి సారయ్య, ఆకుల లక్ష్మణ్, గునిగంటి నర్సింగ రావు, మోతే లచ్చన్న, నవీన్ రెడ్డి, అగ్గు శ్రీకాంత్, కుమారస్వామి, ఎడ్ల సమ్మయ్య, సదానందం, తిరుపతి, నాగేశ్వరరావు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ సమర్పించిన తర్వాత పెన్షనర్‌కు సమాచారం అందించాలి

**మంచిర్యాల (క్రైమ్ మిర్రర్):** జీవన్ ప్రమాణ్ యాప్, ఈ-సేవా, మీ-సేవా ద్వారా లేదా బ్యాంకులు లేదా కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ప్రాంతీయ కార్యాలయాల ద్వారా వ్యక్తిగతంగా లైఫ్ సర్టిఫికేట్‌లను సమర్పించడంలో ఉన్న సమస్యను అధికారుల దృష్టికి తీసుకురావడానికి కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఆర్గనైజేషన్ కమిషనర్ ఝూర?ండ్ రాష్ట్రంలోని ధన్ బాద్ వారికి ఈ-మైయిల్ ద్వారా లేఖ రిటైర్డ్ ఉద్యోగుల తరఫున పంపినామని సింగరేణి రిటైర్డ్ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఉప ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ గురువారం తెలిపారు. లైఫ్ సర్టిఫికేట్ సమర్పించిన ప్పటికీ, గతంలో కొంతమంది పెన్షనర్లు లైఫ్ సర్టిఫికేట్‌ను రికార్డులో సమర్పించకపోవడంతో పెన్షన్‌ను నిలిపివేశారన్నారు దీని దృష్ట్యా, పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికేట్‌లను అందుకున్న తర్వాత వారికి రసీదు (ఎస్ ఎం ఎస్/మెయిల్) పంపే వ్యవస్థను అమలు చేయాలని, ఈ పద్ధతిని సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఇప్పటికే సిపిఆర్ ఎంఎస్ (మెడికల్ కార్డు పునరుద్ధరణ) లైఫ్ సర్టిఫికేట్ ఇచ్చిన తరువాత అప్రువల్ కోసం ఈ విధానం అనుసరిస్తోందని, మరియు ప్రయోజనకరంగా నిరూపించబడిందన్నారు. లైఫ్ సర్టిఫికేట్ సమర్పణ కోసం ఇలాంటి వ్యవస్థను అమలు చేయడం వల్ల పెన్షనర్లకు హామీ లభించడమే కాకుండా పెన్షన్ ఆగిన సందర్భాలలో సంబంధించిన సమస్యలను పరిష్కరించడంలో కూడా సహాయపడుతుందని వేణు మాధవ్ తెలిపారు.

# నక్షభాట కబ్జాను అడ్డుకొని సర్వే నిర్వహణ..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** మండల కేంద్రంలోని సర్వే నెంబర్ 5, 165 లలో గల, ప్రభుత్వ నక్షభాటను కొంతమంది కబ్జా చెయ్యడానికి ప్రయత్నం చేశారు. ఈ కబ్జా తతంగంపై గురువారం ప్రచురించిన క్రైమ్ మిర్రర్ కథనంపై, మండల తహసీల్దార్ జక్కర్తి శ్రీనివాస్ స్పందించారు. వెంటనే తమ సిబ్బందితో కలిసి, నక్ష బాటను సర్వే చేయించారు. ఇప్పటికే అక్కడక్కడా ఈ నక్షను, కబ్జా చెయ్యడానికి ప్రయత్నాలు జరిగాయని, బిల్డింగ్ నిర్మాణాలు అడ్డంగా చేశారని ఆరోపణలు వినపడుతున్నాయి. తాతల నాటి కాలం నుండి, కాలి నడకన గొడ్డు, గోదా నడిచిన బాటను ఎలా కబ్జా చేస్తారని ప్రశ్నిస్తున్నారు. బుధవారం కార్తీక పౌర్ణమి కావడంతో, ప్రభుత్వ కార్యాలయాలకు సెలవు ఉందని, మనల్ని ఎవ్వరూ ఆపలేరనే ఉద్దేశ్యంతో, కొంతమంది ఈ దుస్సాహసానికి పాల్పడ్డారు. ఈ తంతును గమనిస్తున్న స్థానికులు, ఆ మార్గాన ఇండ్లకు చేరుకునే ప్రజలు అడ్డుకున్నారు. ఇదేంది అంటూ కబ్జా చేయు వారిని స్థానికులు నిలదీశారు. ఇది మా పూర్వికుల భూమి అని, మాకు హక్కు ఉందంటూ దౌర్జన్యానికి పాల్పడ్డారు సదరు వ్యక్తులు. బాటను చెరపనివ్వమంటూ, కొంతమంది బిష్మించుకు కూర్చున్నారు. ఇక లాభం లేక ఈ రోజు వెళ్లి రెండు రోజుల్లో వస్తామని చెప్పుకుంటూనే, కబ్జా ప్రయత్నదారులు అక్కడి నుండి వెళ్లిపోయారు. కొంతమందికి అవగాహన లేక చట్ట వ్యతిరేక పనులు చేస్తుంటే, అన్నీ తెలిసిన ఓ ప్రభుత్వ పంతులు కబ్జాకు కాలు దువ్వారు. ఇది మాదే అంటూ ప్రభుత్వ భూమిపై జులుం చూపించారు. ఏ ఆధారాలతో నక్షను కబ్జా చేస్తారని, సదరు వ్యక్తులను స్థానికులు ప్రశ్నించారు.. తహసీల్దార్ హామీతో గురువారం కొంతమేరకు గొడవ సద్దుమనిగింది. సర్వే పూర్తి చేసి, హద్దులు నాటి ప్రభుత్వ భూమిని రక్షిస్తామని ఆయన అన్నారు. చట్ట వ్యతిరేక పనులు చేస్తూ, గొడవలు పెట్టే వారిపై చర్యలు తీసుకుంటామని ఎస్ఐ కృష్ణారెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ పాండు రంగారెడ్డి, సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది, పోలీస్ సిబ్బంది సత్యనారాయణ తదితరులు ఉన్నారు.



# ఆత్మీయ నేస్తానికి ఆపన్న హస్తం..

**జన్నారం,(క్రైమ్ మిర్రర్):** జన్నారం మండలం బాదంపల్లి గ్రామానికి చెందిన గురిజాల సుమతికి తన తోటి పదవ తరగతి బాల్య మిత్రులు ఆపన్న హస్తాన్ని అందించారు. ఆమె భర్త వారం రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందారు. సుమతికి ఆరవ తరగతి చదువుతున్న ఒక కూతురు ఉంది. ఆపత్కాలంలో ఉన్న ఆత్మీయ నేస్తాన్ని పరామర్శించి, ఆర్థిక సాయంతో చేయూతనిచ్చారు. స్నేహితులందరూ ఏర్పరచుకున్న "వసుదైక కుటుంబం ఎస్ ఎస్ సి 2005 జేవీఎన్ఆర్ఎం జెడ్పిఎస్ఎస్ ద్వారక సేవా ట్రస్ట్" ద్వారా రూ 40 వేలు బుధవారం అందజేశారు. కుటుంబ ఆపద సమయంలో భరోసానిచ్చిన బాల్యమిత్రులను గ్రామస్తులతోపాటు పలువురు అభినందించారు

# జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు పెండింగ్ 2 నెలల వేతనాలు చెల్లించాలి

- నేషనల్ హెల్త్ స్కీమ్ ( ఏఐటీయూసీ) మంచిర్యాల జిల్లా ఉద్యోగులు
- డీఎంఅండ్ హెచ్ఓ ఆఫిస్ సినియర్ అసిస్టెంట్ కు వినతిపత్రం



**మంచిర్యాల ,(క్రైమ్ మిర్రర్):** మంచిర్యాల జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ విధానంలో పని చేస్తున్న ఉద్యోగులకు పెండింగ్ లో ఉన్న 2 నెలల పెండింగ్ వేతనాలు, ఏడు నెలల పి ఆర్ సీ ఏరియర్స్ తక్షణమే చెల్లించాలని ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఎంప్లాయిస్ యూనియన్ (ఏఐటీయూసీ అనుబంధం) ప్రధాన కార్యదర్శి బాపు యాదవ్ , రాజ్ కుమార్ ఉ డిమాండ్ చేశారు . ఈ మేరకు మంగళవారం డీ ఎం అండ్ హెచ్ ఆఫిస్ సినియర్ అసిస్టెంట్ శాంతి కుమారి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రతీ నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించి, సుప్రీంకోర్టు తీర్పు మేరకు ఎన్హెచ్ఎం ఉద్యోగులందరికీ సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని,మహిళా ఉద్యోగులకు వేతనంతో కూడిన 180 రోజుల సెలవులు మంజూరు చేయాలని కూడా కోరారు ఈ కార్యక్రమంలో ఎన్ హెచ్ ఎం ఉద్యోగులు బాపు యాదవ్, రాజ్ కుమార్, కిర్తీ, రజిత, తదితరులు పాల్గొన్నారు.

# డిప్యూటీ కలెక్టర్ ని సన్మానించిన ఉద్యమకారుడు



**జన్నారం(క్రైమ్ మిర్రర్):** ఇటీవల గ్రూప్-1 నియామకాల ద్వారా డిప్యూటీ కలెక్టర్ ఉద్యోగానికి ఎంపికై మంచిర్యాల జిల్లా కేంద్రం లో విధుల్లో చేరిన జిల్లా డిప్యూటీ కలెక్టర్ (ట్రెయినీ) విలాయత్ అలీ ని జన్నారం మండలం చింతగూడ గ్రామానికి చెందిన తెలంగాణ విద్యార్థి ఉద్యమకారుడు మేకల అక్షయ్ కుమార్ గురువారం రోజున మంచిర్యాల జిల్లా కేంద్రంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. డిప్యూటీ కలెక్టర్ ని కలిసిన వారిలో చింతగూడ గ్రామ వాసి కుంద నవీన్ పాల్గొన్నారు.

# మృత్యు రహదారులు: నిర్లక్ష్యం ఎవరిది? బలయ్యేది ఎవరు?



సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 06(క్రైమ్ మిర్రర్): ఒక్క క్షణం నిర్లక్ష్యం ఎందరో జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి, ఎన్నో కుటుంబాలను అంధకారంలోకి నేడుతున్నాయి ..ఎంతో మంది కన్నవారికి కడుపుకోతను మిగిలిస్తున్నాయి..సంతోషంగా ప్రారంభమైన ఎన్నో ప్రయాణాలు నేడు శవయాత్రలుగా మారుతున్నాయి..మన రహదారులు ప్రయాణ మార్గాలుగా కాకుండా, రక్తం మరిగిన మృత్యుశాలలుగా మారిపోయాయి.ఇటీవల జరుగుతున్న ఘోర రోడ్డు ప్రమాదాలు మనుషుల నిర్లక్ష్యానికి, వ్యవస్థల వైఫల్యానికి నిదర్శనాలుగా మారాయి "ప్రాణం ఒక్కటే దానికి ప్రత్యామ్నాయం లేదు" అనే సత్యాన్ని మరిచిపోయిన మనిషి నిర్లక్ష్యమే,నేటి రహదారులపై "మరణ శాసనాలు" రాస్తోంది..

### చావుకూడా భయపడే విషాదాలు!

తాజాగా జరిగిన కర్నూలు మరియు చేవెళ్ల బస్సు ప్రమాదాలు సమాజం మనసునే కుదిపేశాయి. తప్పు ఎవరిదైనా, ఫలితాలు మాత్రం భయానకంగా ఎన్నో కుటుంబాల్లో తీరని విషాదాన్ని నింపాయి.

### చేవెళ్ల ఘోరం: రాంగ్ సైడ్‌లో మృత్యురథం!

చేవెళ్ల%-%మీర్జాగూడ వద్ద రాంగ్ సైడ్‌లో దూసుకొచ్చిన అధిక లోడుతో ఉన్న కంకర లారీ ఒక ఆర్టీసీ బస్సును ఢీకొట్టింది. ఒక్క క్షణంలోనే 20 మందికి పైగా ప్రాణాలు గాలిలో కలిసిపోయాయి వాటిలో మూడు నెలల పసికందు కూడా ఉంది! గతంలో ఈ లారీపై అనేక ఉల్లంఘనలు నమోదైనా చర్యలు తీసుకోకపోవడం, చెక్‌పోస్టుల్లో అవినీతి, నిర్లక్ష్యం నియంత్రణ వ్యవస్థల అసమర్థత ఈ ఘోరానికి మూల కారణాలుగా నిలిచాయి.

### కర్నూలు అగ్నిగోళం: అతివేగం, మద్యం నింపిన విషాదం

కర్నూలు జాతీయ రహదారిపై మద్యం సేవించి బైక్ నడిపిన యువకులు డివైడర్‌ను ఢీకొట్టి రోడ్డుపై పడగా, దానిని గమనించని స్లీపర్ బస్సు బైక్ పైకి దూసుకెళ్లింది. క్షణాల్లోనే బస్సు అగ్నిగోళమై 19 మంది సజీవ దహనం అయ్యారు. మద్యం మత్తు, అతివేగం ఈ రెండు నిర్లక్ష్యాలే ఎన్నో కుటుంబాల భవిష్యత్తును అంధకారం చేశాయి..

### గణాంకాలు చెబుతున్న మృత్యు వాస్తవాలు

భారతదేశంలో ప్రతి సంవత్సరం 1.6 లక్షల మంది రోడ్డు ప్రమాదాల్లో చనిపోతున్నారు. అంటే ప్రతి మూడు నిమిషాలకు ఒక ప్రాణం రోడ్డు మీద తుడిచిపెట్టుకుపోతోంది. ఇందులో 70% మంది యువతే (18%-%45 ఏళ్లు) ఉంటున్నారు ఇది దేశ భవిష్యత్తును ప్రశ్నార్థకంగా మారుస్తుంది..

### ఈ నిర్లక్ష్యం ఎవరిది?

ప్రమాదాలకు కారణం ఒక్క డ్రైవర్ మాత్రమే కాదు వ్యవస్థాగత లోపాలు , వ్యక్తిగత నిర్లక్ష్యం , రోడ్ల దుస్థితి అన్నీ వీటికి కారణాలుగా ఉన్నాయి

### వ్యవస్థాగత వైఫల్యాలు

చెక్‌పోస్టులు నియంత్రణ కేంద్రాలుగా కాకుండా వసూళ్ల కేంద్రాలుగా మారాయి. నిబంధనలు ఉల్లంఘించిన వాహనాలపై చర్యలు తీసుకోలేకపోవడం.బస్సుల ఫిట్‌నెస్ తనిఖీలు సక్రమంగా జరగకపోవడం .ప్రభుత్వ బస్సులే పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం వంటివి

### వ్యక్తిగత నిర్లక్ష్యం

మద్యం సేవించి వాహనాలు నడపడం ఇది సామూహిక హత్యాయత్నం వంటిది. అతివేగం, నిద్రలేమి, మొబైల్ ఫోన్ వినియోగం ఇవి కూడా చాలా ప్రమాదాలకు కారణం హెల్మెట్, సీట్‌బెల్ట్ లేకుండా ప్రయాణించడం, వేగ పరిమితులు లెక్కచేయకపోవడం వంటివి,

### రోడ్ల నాణ్యత లోపాలు

గుంతలు, తప్పు డిజైన్‌లు, సరైన లైటింగ్ లేకపోవడం, హెచ్చరిక బోర్డులు లేకపోవడం ఇవన్నీ కూడా ప్రమాదాలకు కారణం అవుతున్నాయి

### పరిష్కార మార్గాలు

ఇది ఏ ఒక్కరి బాధ్యత కాదు ప్రతి పౌరుడి బాధ్యత. ప్రభుత్వాలు ప్రమాదాలు జరిగాక నష్ట పరిహారం ఇచ్చి చేతులు దులుపుకోవడం కదా ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలి.. రోడ్ల మరమ్మతులు, సిగ్నలింగ్ వ్యవస్థలు, ఆటో ఫైన్ కెమెరాలు ఏర్పాటు చేయాలి. చెక్‌పోస్టు అవినీతిపై కఠిన చర్యలు తీసుకోవాలి. వాహనాల ఫిట్‌నెస్ తనిఖీలను నిరంతరం చేయాలి. డ్రైవర్లు మద్యం సేవించి డ్రైవింగ్ చేయకూడదు.రాంగ్‌సైడ్, ఓవర్‌లోడ్ డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలి.ప్రతి ప్రయాణం ముందు వాహనం స్థితిని చెక్ చేయాలి. హెల్మెట్, సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. ట్రాఫిక్ రూల్స్ పాటించాలి.మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదు. నిర్లక్ష్య డ్రైవింగ్ గమనిస్తే ఫిర్యాదు చేయాలి వాహనాన్ని నడిపేది యంత్రం కాదు మనిషి అని గుర్తుంచుకోవాలి, ఆ మనిషి బాధ్యతతో, మానవత్వంతో వ్యవహరిస్తేనే రోడ్డు ప్రయాణాలు సురక్షితమవుతాయి.

### వేగం కన్నా ప్రాణం మిన్న

జాగ్రత్తగా వాహనాలను నడిపించండి, అజాగ్రత్తతో వ్యవహరించి మరొకరి జీవితాన్ని మరణ గమ్యంగా మార్చకండి.. ఒకరి నిర్లక్ష్యం ఇంకొకరికి జీవితకాల శిక్ష కావొద్దు ..




## 42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం బీసీలు అంతా ఉద్యమించాలి

క్రైమ్ మిర్రర్ వలిగొండ: యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద గురువారం రాజకీయ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మౌన దీక్ష చేపట్టారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,42 శాతం రిజర్వేషన్ బిల్లు కోసం బీసీలు అంతా ఉద్యమించాలని, రాజకీయాలకు అతీతంగా కలసి రావాలని వారు డిమాండ్ చేశారు.హక్కుల సాధన కోసం తాడోపేడో తేల్చుకోవడానికి అవసరమైతే త్యాగాలకు సిద్ధపడాలని వారన్నారు.ఈ కార్యక్రమానికి బీసీ సంఘం మండల అధ్యక్షులు సాయిని యాదగిరి అధ్యక్షత వహించగా సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి,గాజుల ఆంజనేయులు,మెరుగు వెంకటేశం,ఈర్లపల్లి ముత్యాలు,నానచర్ల రమేష్,సిపిఐ మండల సహాయ కార్యదర్శి ఎల్లంకి మహేష్ నాయకులు,బొడిగె సుదర్శన్,సుద్దాల సాయికుమార్, బీసీ నాయకులు వేల్పుల యాద మల్లయ్య,జోగు అంజయ్య,ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచందర్, బిఎస్పి నాయకులు గుండు కృష్ణ గౌడ్, చేగురి అజయ్,పట్నం, బాలయ్య పబ్బు, స్వామి, సెట్టయ్య, కొండూరు సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు.

## భారతీయ పత్తి సంస్థ నిబంధనల వల్ల పత్తి రైతులకు అన్యాయం: పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి

### పత్తి రైతులకు అండగా పత్తి కొనుగొల్ల నిబంధనల్లో మార్పులు: చందుపట్ల రాజిరెడ్డి



క్రైమ్ మిర్రర్, పరకాల: భారతీయ పత్తి సంస్థ నిబంధనల వల్ల పత్తి రైతులకు అన్యాయం జరుగుతుంది వెంటనే కేంద్ర ప్రభుత్వం భారతీయ పత్తి సంస్థ నిబంధనలో మార్పులు చేయాలి అని పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా చందుపట్ల రాజిరెడ్డి మాట్లాడుతూ ఈ సీజన్లో కురిసిన అకాల వర్షాల వల్ల తేమశాతం అధికంగా 18 నుండి 20 వరకు వస్తుంది అకాల వర్షాల వల్ల ఇప్పటికే నష్టపోయినటువంటి రైతులకు అండగా కేంద్రం తేమ శాతాన్ని 8 నుంచి 12 శాతం పరిమితిని 18 నుంచి 20% కి పెంచాలి అని, ఒక ఎకరాకి 7 క్వింటాల్ పరిమితిని పెంచి గతంలో మాదిరిగానే ఎకరానికి 12 క్వింటాల్ పరిమితిని చేయాలి, కొత్తగా వచ్చిన స్లాట్ విధానాన్ని రద్దు చేయాలి, భారతీయ పత్తి సంస్థ నిబంధనల కారణంగా %ా1బీ ా2బీ ా%3 నూతన విధానాల ద్వారా రైతులు అయోమయానికి గురవుతున్నారు రైతులకు రవాణా ఖర్చులు పెరుగుతున్నాయి సత్వరమే ఈ పద్ధతిని నిలిపివేయాలి అని అన్నారు.




## సీఐటీయూ జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా**

**చౌటుప్పల్. నవంబర్ 06. క్రైమ్ మిర్రర్ :** యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట లో ఈ నెల 8న జరిగే జిల్లా 4 వ మహాసభలను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి పాషా కోరారు. గురువారం వారి చేతుల మీదుగా కరపత్రలను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..1970లో సిఐటియు ఆవిర్భవించిన నాటి నుండి నేటి వరకు అనునిత్యం కార్మికుల సమస్యలపై పోరాటాలు నిర్వహించడంలో దేశంలోనే అగ్రగామి కార్మిక సంఘంగా సిఐటియు పనిచేస్తుందని అన్నారు. కార్మికులకు నష్టం చేసే ప్రభుత్వ విధానాలను ప్రశ్నిస్తూ కార్మికులను ఐక్యం చేస్తూ రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో రైతులకు అండగా నిలబడింది సిఐటియు అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో నాలుగు లేబర్ కోడ్ లను తీసుకొస్తుందని అన్నారు. 8 గంటల పని దినాన్ని కేంద్ర ప్రభుత్వం 12 గంటలు పెంచడానికి ప్రయత్నిస్తే పోరాటంతో ప్రభుత్వాన్ని వ్యతిరేకించి పోరాడింది సిఐటియు కార్మిక సంఘం అని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బత్తుల దాసు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కలకుంట్ల శివ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు నెల్లికంటి నరసింహ, నాయకులు గంగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, పల్స%శీ% రవి, మార్గం భాగ్యమ్మ ,ఓర్సు నరసింహ, చంద్రయ్య, తూర్పునూరు యాదయ్య, మహంకాళి, యాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కాటేపల్లిలో సన్న బియ్యం,చేతిసంచుల పంపిణీ



**పెద్ద కొడప్గల్ క్రైమ్ మిర్రర్** అర్హులందరికి నూతన రేషన్ కార్డులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందజేశారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మల్లప్ప పటేల్ అన్నారు. గురువారం కామారెడ్డి జిల్లా పెద్ద కొడప్గల్ మండలం కాటేపల్లి గ్రామంలోని రేషన్ షాప్ లో లబ్దిదారులకు సన్న బియ్యంతో పాటు చేతి సంచుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో గత పది సంవత్సరాలుగా చాలా మంది అర్హులకు రేషన్ కార్డులు లేవని తెలిపారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో ఒక్క కొత్త కార్డ్ కూడా ఇవ్వలేదని విమర్శించారు.బిఆర్ఎస్ ప్రభుత్వంలో పేదలకు దొడ్డు బియ్యం అందజేసేవారని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక పేదలందరూ సన్నబియ్యం తినాలనే ఉద్దేశంతో రేషన్ లబ్ది దారులకు సన్న బియ్యం పంపిణీ చేస్తుందని అన్నారు.రేషన్ కార్డ్ ల పంపిణీ నిరంతర ప్రక్రియ అని ఆయన తెలిపారు.అన్నివర్గాల ప్రజలకు ఆమోద యోగ్య మైన పాలన కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ అశోక్ పటేల్,కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు మొహిద్దీన్ పటేల్,నాయకులు మొగలగౌడ్, పర్వయ్య, గంగా గౌడ్, కిషన్, షఫీ, భారత్యా నాయక్, రమేష్ దేశాయ్, గంగారాం, రాంచందర్, హాజీ, బాల్ రాజ్,జేతి నాయక్,చందర్,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటన

**సుమారు 40 ఎకరాల పంట ధ్వంసం**

**నివేదిక అనంతరం నష్టపరిహారం: కలెక్టర్ రాహుల్ శర్మ**



**క్రైమ్ మిర్రర్, పలిమెల:** జయశంకర్ జిల్లా పలిమెల మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ గురువారం పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా పలిమెల మండలం లెంకలగడ్డ శివారు అటవి ప్రాంత పంట పొలాలలో బారి సుడిగాలికి ధ్వంసం అయిన పంటలను అధికారులతో కలిసి పరిశీలించారు. మంగళవారం బారి సుడిగాలి ప్రభావానికి పంటలు, అడవిలో చెట్లు కూలిపోగా సుమారు 30 నుండి 40 ఎకరాలలో పత్తి, మిర్చి, వరి పంటలు ధ్వంసం అయ్యాయి. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ, ఉద్యాన వన శాఖ అధికారులు ప్రాథమికంగా పంట నష్టాన్ని అంచనా వేసి నివేదికలు అందించాలని అధికారులను ఆదేశించారు. అధికారులు అందించిన నివేదికను ప్రభుత్వానికి పంపిస్తామని రైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. అనంతరం వాహనం వెళ్ళడానికి అవకాశం లేకపోగా మోటార్ సైకిల్ పై అటవీ శాఖ అధికారులతో కలిసి వెళ్లి నేలకొరిగిన వృక్షాలను పరిశీలించారు. అటవి ప్రాంతంలో విరిగిన చెట్లను లెక్కించి నివేదిక అందించాలని సూచించారు. చెట్లు నేలకొరిగిన చోట నూతన ప్లాంటేషన్ చేపట్టి అడవుల పునరుద్ధరణ కు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ శాఖ అధికారి నవీన్ రెడ్డి, ఉద్యానవన శాఖ అధికారి సునీల్, వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, తహసీల్దార్ సునీల్, ఎంపిడిఓ సాయి పవన్ ఇతర శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాధలు పెట్టకండి... ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు చెల్లించండి

**మాహత్మ గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్**



**చౌటుప్పల్. నవంబర్ 06. క్రైమ్ మిర్రర్:** గత నాలుగు సంవత్సరాల నుండి ఫీజు రీయింబర్స్మెంట్ చెల్లించకుండా రాష్ట్ర ప్రభుత్వం ఇటు విద్యార్థులను, అటు కళాశాల యాజమాన్యాలను బాధలు పెడుతున్నదని, వెంటనే బకాయిలు చెల్లించాలని మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఆర్గనైజింగ్ సెక్రటరీ బత్తుల శంకర్ అన్నారు. గురువారం చౌటుప్పల్ ఉన్నత విద్యా సంస్థల సమైక్య ఆధ్వర్యంలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలో వలిగొండ రోడ్ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వివిధ కళాశాల యాజమాన్యాలు, అధ్యాపకులు కలిసి ఘనంగా పూలమాలలు వేసి నివాళులర్పించి, అనంతరం వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా బత్తుల శంకర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో విద్యార్థినీ ,విద్యార్థులకు ఇవ్వవలసిన ఫీజు బకాయిలు గత నాలుగు సంవత్సరాల నుండి సుమారుగా పదివేల కోట్లు సకాలంలో ఇవ్వకపోవడం వల్ల ఉన్నత విద్యాసంస్థలు నడిపిస్తున్న యాజమాన్యాలకు ఆర్థిక భారం పెరిగి కళాశాల మూసి వేయవలసిన పరిస్థితి వచ్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాల నుండి డిగ్రీ కళాశాలల్లో అనేక సందర్భాల్లో ఉద్యమాలు, రాస్తారోకోలు నిర్వహించామని తెలిపారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల ఫాతీ ఆధ్వర్యంలో ఈనెల మూడో తారీకు నుండి నిరవధిక బంద్ కు పిలుపునివ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా భవిష్యత్ కార్యక్రమాల్లో భాగంగా ఈనెల 8న ఎల్బీ స్టేడియం లో భారీ బహిరంగ సభ నిర్వహించబోతున్నామని తెలిపారు. ఇట్టి బంద్ ను ప్రభుత్వం నుండి రావాల్సిన బకాయిలు కనీసం ఐదువేల కోట్లు ఇచ్చేదాకా బంద్ విరమించుకునే ప్రసక్తి లేదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి రాష్ట్ర సంఘ సభ్యులతో చర్చలు జరిపి, సకాలంలో ఫీజు బకాయిలు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల విద్యార్థులకు జరగాల్సిన పరీక్షలు సకాలంలో జరగకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళటం కష్టమవుతుందని అన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఫీజులు విడుదల చేయాలని ఆయన కోరారు. ఇట్టి కార్యక్రమానికి మండల జూనియర్ కళాశాల యజమాన్యాలు పూర్తి మద్దతును ప్రకటించాయన్నారు. ఈ కార్యక్రమంలో నలంద డిగ్రీ కళాశాల డైరెక్టర్ చిలువేరు దుర్గయ్య, గాయత్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ అంజయ్య, మాతృశ్రీ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మహేందర్ రెడ్డి, శ్రీ చైతన్య పారామెడికల్ డైరెక్టర్ ఢిల్లీ శేఖర్ రెడ్డి, జేబీఎం ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ గంగాపురం జంగయ్య, ప్రతిభ ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ సిలివేరు శ్రీనివాస్, కళాశాల అధ్యాపక బృందం, తదితరులు పాల్గొన్నారు.

# అఖండ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాచకొండలో అఖండ దీపారాధన





**సంస్థాన్ నారాయణపురం, నవంబర్ 06క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల రాచకొండ ఫోర్ట్ పైన కార్తీక పౌర్ణమి సందర్భంగా అఖండ ట్రస్ట్ ఆధ్వర్యంలో వీరపట్నం గంగమ్మకు హారతి ఇచ్చి గ్రామ గ్రామాల పురవీధుల నుండి భక్తుల ధూప దీప హారతిలను అందుకుంటూ రాచకొండ శివలింగం వరకు జరుగుతూ 11వ సారి అఖండ జ్యోతి ప్రజ్వలన అంగరంగ వైభవంగా వెలిగించారు. ఈ నేపథ్యంలో వారు మాట్లాడుతూ ఈ అఖండ జ్యోతి వెలిగించడం యొక్క ఉద్దేశం ప్రజలంతా సుఖ సంతోషాలతో జీవించాలని,పాడి పంటలు సమృద్ధిగా పండుతాయని వారు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో సదా వెంకట్ రెడ్డి,ఒరుగంటి శ్రీనివాస్,సూరపెల్లి వెంకటేష్,గోర వీరేష్ గౌడ్,వంగరి రఘు,పత్రికా విలేకరి సింగం కృష్ణ,రవీందర్ రెడ్డి, భాస్కర్, చందు, భాను చందర్, ముత్యాల, శివ, వెంకటేష్, రమేష్, వీరేశం, రాజశేఖర్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో కనీస మౌలిక వసతులు కల్పించాలి

ఏఐవైఎఫ్




**క్రైమ్ మిర్రర్ వలిగొండ:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పూర్తిస్థాయి వైద్య మెడికల్ ఆఫీసర్లను నియమించాలి అని అఖిల భారత యువజన సమాఖ్య ఏఐవైఎఫ్ జిల్లా సమితి పిలుపుమేరకు గురువారంవలిగొండ,వేములకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను సందర్శించి,మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల వైద్య సదుపాయం కల్పించే ఆసుపత్రిగా ఉన్నది.ఇందులో ఇద్దరు మెడికల్ డాక్టర్ లు ఉండాలి,కానీ ఉన్నది ఒకే డాక్టర్ అది కూడా దాదాపు 8 నెలలుగా డిప్యూటేషన్ పైన విధులు కొనసాగిస్తున్నారు, వాచ్మెన్,అటెండర్ లేక ఇబ్బందులు పడవలసి వస్తుంది.వెంటనే పూర్తిస్థాయి సిబ్బందిని నియమించాలని అన్నారు.కాంట్రాక్ట్ పద్ధతిలో ఉన్న సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలని అన్ని రకాల మందులు,అందించాలని కుక్క,కోతి,పాము కాటు వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచాలని కోరుతూ,మెరుగైన డయాగ్నోస్ట్ పరికరాలను,బెడ్స్ పెంచాలని,ఏఐవైఎఫ్ వలిగొండ మండల సమితి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్,ఏఐవైఎఫ్ మండల అధ్యక్ష కార్యదర్శులు మారోజు నరసింహాచారి,సుద్దాల సాయికుమార్, సహాయ కార్యదర్శి గుండెగాని నాగరాజ్, సలిగంజి కృష్ణకుమార్, సోమేష్,ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలికి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందచేసిన

బిఆర్ఎస్ నాయకులు బెల్లంకొండ నర్సింహా

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్06(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం గంగమూల తండ గ్రామ పంచాయతీ పరిధిలోని నిరుపేద కుటుంబానికి చెందిన కరంటోతు తాహూర్ భార్య కరంటోతు పరిగా గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఇట్టి విషయం తెలుసుకున్న బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మాజీ వార్డు సభ్యులు బెల్లంకొండ నర్సింహ గురువారం చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మెగావత్ బిచ్యా నాయక్ తో కలిసి పరిగా కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సంతాపం ప్రకటించి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకున్నారు.అనంతరం పరిగా కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందచేశారు.భవిష్యత్తులో తావూర్ కుటుంబానికి అండగా ఉంటానని భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎస్ఎంసీ ఛైర్మెన్ నేరడి నర్సింహ,నాయకులు చుక్క నర్సింహ,కొండూరు నర్సింహ, బిఆర్ఎస్ యువజన సంఘం నాయకులు నాతి బంగారు రాజు గౌడ్,చుక్క కళ్యాణ్,ఏర్పుల సాయి తదితరులు పాల్గొన్నారు.



# ఉచిత విద్యుత్ పై అయోమయంలో రజక వృత్తిదారులు? గోపి రజక

18 నెలలుగా బిల్లులు రాక వృత్తిదారులపై విద్యుత్ అధికారుల ఒత్తిడి ? కేతూరి శివన్న

తక్షణమే బకాయిలు విడుదల చేయాలి - నాగేష్

**మహబూబ్నగర్, నవంబర్ 06(క్రైమ్ మిర్రర్):** తెలంగాణలో 250 యూనిట్ల ఉచిత విద్యుత్ గత ప్రభుత్వం తీసుకొచ్చిన పథకాన్ని ఈ ప్రభుత్వం కొనసాగిస్తుందని బిసి మంత్రి పొన్నం ప్రభాకర్ గతంలో చెప్పడం జరిగింది కాని 18 నెలలుగా బిల్లులు రాక అయోమయంలో వృత్తి దారులు ఉన్నారని తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక అన్నారు. మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని తెలంగాణ చౌరస్తాలోని జిల్లా కార్యాలయంలో గురువారం తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షులు కేతూరి శివన్న అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా ముఖ్యనాయకుల సమావేశానికి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 73 వేల మంది రజక వృత్తి దారులు ఉచిత విద్యుత్ పై ఆధారపడి ఇస్త్రీ చేస్తున్నారని కానీ 18 నెలలుగా ఒక్కొక్కరికి వెయ్యిలలో బిల్లులు రావడం విద్యుత్ అధికారులు కట్టాలని ఒత్తిడి చేయడం ఈవిధంగా ఇస్త్రీ చేసే వృత్తిదారులు అయోమయంలో పడ్డారని గోపి రజక అన్నారు. కరెంట్ డిపార్ట్మెంట్ కు కోట్లలో ఉన్న ఉచిత విద్యుత్ బకాయి బిల్లులను తక్షణమే ప్రభుత్వం చెల్లించి వృత్తిదారులను ఆదుకోవాలి వారన్నారు. బీసీ మంత్రి పొన్నం



ప్రభాకర్ ని గతంలో తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర కమిటీ వారిని కలిసి విషయాన్ని వివరించడం జరిగింది కాబట్టి వారు పెద్ద మనస్సు చేసుకొని తక్షణమే ఉచిత విద్యుత్ బిల్లుల బడ్జెట్ విడుదల చేస్తారని రాష్ట్ర రజక కులవృత్తిదారులు ఆశాభావంతో ఉన్నారని వారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు సి.సతీష్ దర్మపుర్ ,పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ మడెలయ్య నాగేష్,పట్టణ ప్రధాన కార్యదర్శి మైబు రజక తదితరులు పాల్గొన్నారు

# వక్ఫ్ బోర్డు భూమిలో అక్రమ మైనింగ్ ను ఆపండి

తహసిల్దార్ కు సంగెం గ్రామస్తులు వినతి..

**కేశంపేట,(క్రైమ్ మిర్రర్):** వక్ఫ్ బోర్డ్ భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ లను ఆపాలంటూ సంగెం గ్రామస్తులు తహసిల్దార్ రాజేందర్ రెడ్డికి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు.మండల పరిధి సంగెం గ్రామ పరిధిలో సర్వేనెంబర్ 20 లో ఉన్న భూమి వక్ఫ్ బోర్డ్ సంబంధించినదని సదరు భూమిలో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ మైనింగ్ చేపడుతున్నట్లు తెలిపారు. అయితే కొంతమంది . మైనింగ్ శాఖకు తప్పుడు సమాచారం ఇచ్చి మైనింగ్ చేసేందుకు అనుమతి తెచ్చుకునే ప్రయత్నం జరుగుతుందని దానిని అడ్డుకోవాలని గ్రామానికి చెందిన మైనారిటీ నాయకులు షకీల్, సలీం లు కేశంపేట తహసిల్దార్ కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. వక్ఫ్ బోర్డ్ భూమికి సంబంధించినదని అధికారిక గెజిట్ కూడా ఉందని ఆ గెజిట్ సీరియల్ నెంబర్ 31378 గా నమోదై ఉందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆ భూమిలో ఒక గుట్ట ఉందని గుట్టపైన “దర్గా” ఉన్న గుట్టను పూర్తిగా ధ్వంసం చేసే కుట్ర



జరుగుతున్నట్టుగా ఆరోపించారు. అక్రమ మైనింగ్ ఎలాంటి అనుమతులు ఇవ్వకుండా తగు విచారణ జరిపి వక్ఫ్ బోర్డ్ భూమిని కాపాడి నిషేధిత జాబితాలో ఉంచాలని కోరారు.సర్వే ఆఫ్ వక్ఫ్ ప్రాపర్టీస్ కు సంబంధించిన ధ్రువ పత్రాలను తహసీల్దార్ కు అందించి చర్య తీసుకోవాలనీ కోరారు.

## వేములపల్లిలో దారుణం.... విషపు ఆహారం తిని 100కు పైగా గొర్రెలు మృతి

రోధిస్తున్న గొర్రెల కాపరులు... సుమారు 20 లక్షల నష్టం

**క్రైమ్ మిర్రర్ ప్రతినిధి, వేములపల్లి:** విషపు ఆహారం తిని 100కు పైగా గొర్రెలు మృతి చెందిన సంఘటన నల్గొండ జిల్లా, వేములపల్లి మండల కేంద్రం సమీపంలో గురువారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే..... సూర్యాపేట జిల్లా, పెన్పహాడ్ మండలం, అన్నారం, అనంతరం, దోసపాడు గ్రామాలకు చెందిన ఉప్పునూతల సైదులు, శ్రీరాముల కోటయ్య, శ్రీరాముల గోపాలు ,ఆవుల కోటయ్య, ఆవుల వెంకన్న లు తమ గొర్రెలను గత కొన్ని రోజులుగా మండల కేంద్రం సమీపంలో మేపుతున్నారు. కాగా బుధవారం రాత్రి 80 గొర్రెలు, గురువారం 40 గొర్రెలకు పైగా మృతి చెందినట్లు తెలిపారు. సుమారు 20 లక్షల



పైగా నష్టం వాటిల్లినట్టు గొర్రెల కాపరులు వాపోయారు. భారీ సంఖ్యలో గొర్రెలు చనిపోవడంతో గొర్రెల కాపరులు రోధిస్తున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని కోరుతున్నారు. గొర్రెలు చనిపోవడానికి కారణం విషపు ఆహారం కానీ, విషపు నీరు కానీ అయ్యుండొచ్చు అని స్థానిక పశు వైద్యాధికారి అశోక్ తెలిపారు. పోస్టుమార్టం తర్వాత గొర్రెల మృతికి కారణాలు తెలుస్తాయి అన్నారు.

# రేడియల్ రోడ్డు కోసం రాస్తారోకో చేసిన బిజెపి నాయకులు

**రేడియల్ రోడ్డు పనులను వెంటనే పూర్తి చేయాలి - శ్రీరాములు అందెల**



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మహేశ్వరం నియోజకవర్గం బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి ఆధ్వర్యంలో రేడియల్ రోడ్ నెంబర్ 26 పనులను పూర్తిచేయాలని కోరుతూ మహాధర్నా చేపట్టి రాస్తారోక నిర్వహించారు. ఈ యొక్క మహా ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ రేడియల్ రోడ్ నెంబర్ 26 కంచన్బాగ్ నుండి బాలాపూర్ చౌరస్తా, బడంగ్ పేట్ మీదుగా నాదర్గుల్, ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్ వరకు 150 ఫీట్ల రోడ్డును 2009లో నాటి కాంగ్రెస్ హయాంలో జైపాల్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు ఈ రోడ్డును సాంక్షన్ చేశారని నాటి నుండి నేటి వరకు ఈ రోడ్డు పనులను ఎవరూ పూర్తి చేయలేదని పెరుగుతున్న జనాభా దృష్ట్యా ఈ రోడ్డు సరిపోవట్లేదని, ఉన్నటువంటి రోడ్డు సరిగా లేకపోవడం వల్ల అనేక ప్రమాదాలు జరిగి ప్రాణాలు కోల్పోతున్నారని ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్నికలకు ముందు తూతూ మంత్రంగా నాటి మంత్రిగా ఉన్న సబితా ఇంద్రారెడ్డి పనులను ప్రారంభించినట్టు నటించి ప్రజలను నమ్మించి ఓట్లను వేయించుకున్నారన్నారు, నాడు 2017 సంవత్సరంలో ఇదే రోడ్డు కొరకు సబితా ఇంద్రారెడ్డి పాదయాత్ర చేశారని మరి ఇప్పుడు గుర్తుకు రావడం లేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు సంవత్సరాలు అవుతున్న ఈ జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు ఈ నియోజకవర్గ సమస్యలను పట్టించుకోవట్లేదని వెంటనే ఈ రోడ్డును పట్టించుకోని పనులను ప్రారంభం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, ఫ్లోర్ లీడర్లు, డిప్యూటీ ఫ్లోర్ లీడర్లు, మాజీ కార్పొరేటర్లు, మీర్ పేట్ కార్పొరేషన్ బిజెపి అధ్యక్షులు, బీజేవైఎం నాయకులు, బడంగ్ పేట్, నాదర్గుల్ గ్రామ పెద్దలు మరియు వివిధ కాలనీవాసులు పెద్ద సంఖ్యలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వైద్య సిబ్బంది సమయపాలన పాటించాలి**

**ఆస్పత్రిలో రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి**

**రంగారెడ్డి జిల్లా డి ఎం హెచ్ ఓ లలిత**



**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి (ఆమనగల్లు):** వర్షాకాలం నేపథ్యంలో ప్రభలే సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆసుపత్రి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని డిఎంహెచ్ఓ డాక్టర్ లలిత, కందుకూరు డిప్యూటీ డిఎంహెచ్ఓ గీత తో కలిసి ఆమనగల్లు ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులకు సూచించారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని గురువారం డిఎంహెచ్ఓ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రికార్డులను పరిశీలించి డ్రాయింగ్ ఆఫీసర్ మైమున, మంజులాదేవి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ వైద్యాధికారి నాగరాజు, డెంటల్ వైద్యాధికారి జయశ్రీ, నర్సింగ్ ఆఫీసర్లతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ఇప్పటివరకు ఆస్పత్రిలో నమోదైన విషజ్వరాల కేసులు, అందించిన చికిత్స గురించి ఆరా తీశారు. అదేవిధంగా ఓపి, ఐపి, గర్భిణి స్త్రీలకు సంబంధించిన రికార్డులు, కుక్క, పాము, కోతి కాట్లకు సంబంధించిన వ్యాక్సిన్ రికార్డులను పరిశీలించి పలు సూచనలు చేశారు. ట్రామా కేర్, గర్భిణీల డెలివరీ, ఎమ్.సి.హెచ్, ప్రమాదాలకు గురైనవారికి చికిత్సలపై గర్భిణీలకు అందించే చికిత్స గురించి ఆరా తీశారు. అనంతరం సిహెచ్ సి నూతన భవన నిర్మాణ పనులపై అడిగి తెలుసుకుంటున్నారు. వర్షాకాల నేపథ్యంలో మలేరియా, టైఫాయిడ్, డెంగ్యూ వంటి విషజ్వరాలు, శ్వాసకోశ వ్యాధులు, సీజనల్ వ్యాధులు ప్రభలకుండ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పీహెచ్సీలో రోగులకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండ వైద్యులు, వైద్య సిబ్బంది అందుబాటులో ఉంటూ విధుల పట్ల ఎలాంటి అలసత్వం వహించరాదని ఆదేశించారు. ప్రతి ఒక్కరు సమయపాలన పాటించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేలా కృషి చేయాలని ఆదేశించారు. పి హెచ్ సి లో కుక్కకాటు, పాము , కోతికాటుకు సంబంధించిన వ్యాక్సిన్ అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. జిల్లా ప్రోగ్రాం అధికారి అక్రమ్, డ్రాయింగ్ ఆఫీసర్ డాక్టర్ మైమునబేగం, వైద్యులు మంజులాదేవి, నాగరాజు, డెంటల్ వైద్యాధికారి జయశ్రీ, హెడ్ నర్స్ ఏసుమణి, నర్సింగ్ ఆఫీసర్లు సునీత, దేవేందర్, సాయి లక్ష్మి, కృష్ణ లీల, మధు, ఫార్మాసిస్ట్ ఇందిర, ల్యాబ్ టెక్నీషియన్ వేణు, వైద్య సిబ్బంది మునీర, గోపాల్ రెడ్డి, హనుమంతు, గుజ్జరి శ్రీను, సురేష్, మంగ, తదితరులు ఉన్నారు.

# బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటిని కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**కూకట్ పల్లి, నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ విజయం మహిళా శక్తి ప్రతిఫలంగా నిలవాలని రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. గురువారం టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఆధ్వర్యంలో బీజేపీ ఎర్రగడ్డ డివిజన్ కార్యదర్శి అరుణ గారపాటి, వారి మిత్ర బృందం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆమెకు రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో సునీత, సుజాత, కుమారి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మహిళలకు రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో సమాన హక్కులు కల్పించేందుకు కృషి చేస్తోంది. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సాధికారత దిశగా పలు విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. అందుకే ప్రతి మహిళ కాంగ్రెస్ పార్టీ వెనుక నిలబడాలి అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు స్వయం సమృద్ధి కలిగించే పథకాలను అమలు చేస్తోంది అని పేర్కొన్నారు.



# 42 శాతం రిజర్వేషన్ల సాధనకై...

**బిసి జేఏసి ఆధ్వర్యంలో మౌన ప్రదర్శన**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం జనాభా ప్రాతిపదికన బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర బిసి జేఏసి పిలుపు మేరకు గురువారం కల్వకుర్తి బిసి జేఏసి ఆధ్వర్యంలో తెలంగాణ తల్లి విగ్రహం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల కండువాలతో మౌన ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి జేఏసి నేతలు బిసి రిజర్వేషన్లు సాధించే వరకు ఈ ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని 42% రిజర్వేషన్లను 9వ షెడ్యూల్లో చేర్చి బిసిలకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిసి జేఏసి నేతలు సదానందం గౌడు, రాజేందర్, గోపాల్, బానుచందర్, సురేష్, జంగయ్య, దామోదర్ గౌడ్, శేఖర్ ముదిరాజ్, సైదుల్ యాదవ్, పాండు యాదవ్, రవి, రామ్ సాగర్ అమరేందర్, కృష్ణయ్య, సుధాకర్, సతీష్, రాజు, వీరస్వామి, ఎముక జంగయ్య, శ్రీనివాస్ తదతరులు పాల్గొన్నారు.

# పల్లె బాటలో విద్యుత్ సిబ్బంది



**మద్దిరాల క్రైమ్ మిర్రర్** విద్యుత్ సరఫరాలో ఏర్పడే ఆటంకాలను గుర్తించి సరి చేయుటకు గాను ఏఈ రమేష్ ఆధ్వర్యంలో పోలుమల్ల గ్రామంలో తమ సిబ్బందితో పర్యటించి లెవెన్ కె.వి,ఎల్టి లైన్, ట్రాన్స్ఫార్మర్ లను సరి చేసినారు. విద్యుత్ సిబ్బంది ప్రజలకు 24 గంటలు కరెంటు సరఫరా చేయుటకు నిరంతరంగా అందుబాటులో ఉంటామని ఏఈ రమేష్ పేర్కొన్నాడు. ఈ కార్యక్రమంలో లైన్ ఇన్స్పెక్టర్ కాజా, శ్రీనివాస్, చెరుకు మల్లయ్య, లైన్మెన్ ఎర్రయ్య, అసిస్టెంట్ లైన్మెన్ రమేష్, జూనియర్ లైన్మెన్ శ్రీనివాస్, ఆర్టిజన్ ఎల్లయ్య ,లింగారెడ్డి పాల్గొన్నారు

# లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో నో సోషల్ మీడియాపై అవగాహనా కార్యక్రమం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ లోని లార్డ్స్ ఒలింపియాడ్ స్కూల్ లో నేటి సమాజంలో జరుగుతున్న వికృత చేష్టలు, వాటి పరిణామాలపై విద్యార్థులలో అవగాహనా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. సోషల్ మీడియా యొక్క ప్రతిక్షులాలను, దాని వల్ల విద్యార్థుల మీద పడే ప్రభావం, అందువల్ల సమాజంలో జరిగే దుష్పరిమాణాలను తెలియజేస్తూ లార్డ్స్ విద్యార్థుల నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. లార్డ్స్ గ్రూప్ చైర్మన్ సిద్దాల బీరప్ప, వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాతూ సోషల్ మీడియా విద్యార్థులను ఎలా ప్రభావితం చేస్తుందో, దీనిపై తల్లిదండ్రులు బాధ్యతను సక్రమంగా నిర్వహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో లార్డ్స్ డైరెక్టర్ సిద్దాల శ్రీలత, డీన్ సతీష్, లార్డ్స్ ఒలింపియాడ్ ప్రిన్సిపాల్ బానూరు శ్రీనివాస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు.



# అమ్మపల్లి సీత రామచంద్ర స్వామి ఆలయం తరహాలో అభివృద్ధికి శ్రీకారం

**ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి**






**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని గచ్చుబావి శివాలయం, కోనేరు ను అభివృద్ధి చేయడానికి ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ టాస్క్ సి ఓ ఓ సుంకిరెడ్డి రాఘువేంద్ర రెడ్డి శ్రీకారం చుట్టారు. పురాతన దేవాలయాల సంరక్షణ పట్ల ప్రత్యేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు సాగుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. శంషాబాద్ అమ్మపల్లి శ్రీ సీతారామచంద్ర స్వామి వారి పురాతన దేవాలయాన్ని గురువారం ఆయన సందర్శించారు. అక్కడ జరుగుతున్న ఆలయ పునరుద్ధరణ కోనేరు శుద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు. అక్కడి నమూనా ఆధారంగా ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో దేవాలయ పరిసరాల పరిశుభ్రత, కోనేరు శుద్ధి, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక ప్రణాళిక రూపొందిస్తామని సుంకిరెడ్డి రాఘువేందర్ రెడ్డి తెలిపారు. ఐక్యత ఫౌండేషన్ సభ్యులు జైపాల్ రెడ్డి, సాయి, క్రాంతి తదితరులు ఉన్నారు.

# ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలి .... అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**ఆయిల్ పామ్ పంట సాగుపై అధికారులకు నిర్వహించిన శిక్షణ, అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్**




**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి )నవంబర్ 6:** ఆయిల్ పామ్ సాగు లక్ష్యాలను చేరుకోవాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తెలిపారు. ఖమ్మం జిల్లా ఉద్యానవన, సహకార శాఖ, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశ మందిరంలో గురువారం ఏర్పాటు చేసిన అధికారుల శిక్షణ, అవగాహన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణ లక్ష్యాలను చేరుకోవడంపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. నష్టం ఎట్టి పరిస్థితుల్లో సంభవించడానికి ఆస్కారం లేని పంట ఆయిల్ పామ్ అని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులకు ఆయిల్ పామ్ పంట సాగు అధిక లాభాలు కల్గిస్తుందని అన్నారు. 76 ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల పరిధిలో ఆయిల్ పామ్ సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని, దీని కోసం నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలని, జిల్లా ఉన్నతాధికారులు వివిధ చోట్ల పాల్గొంటారని అదనపు కలెక్టర్ తెలిపారు. రైతులకు మొదటి 3 సంవత్సరాల పాటు అంతర్ పంటల ద్వారా ఆదాయం లభిస్తుందని అన్నారు. అంతర్ పంటల సాగుపై రైతులకు అవసరమైన సూచనలు, సలహాలు అందించాలని అన్నారు. ఆయిల్ పామ్ పై పి.ఏ.సి.ఎస్ జనరల్ బాడీ సమావేశం నిర్వహించాలని అన్నారు. పంట కోతలు ముగిసిన తర్వాత మరోసారి వరి, ఇతర పంటలు సాగు చేయకుండా ఆయిల్ పామ్ సాగు వైపు రైతులు ముందుకు వచ్చేలా చూడాలని, పి.ఏ.సి.ఎస్. ద్వారా కనీసం వేయి మంది రైతులు నూతనంగా ఆయిల్ పామ్ సాగు చేయాలని అన్నారు. సోమవారం పి.ఏ.సి.ఎస్. చైర్మన్ లతో మరో మారు సమావేశం నిర్వహించాలని, రాబోయే గురువారం నుంచి ఫీల్డ్ లెవల్ లో పని చేయాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగులు ఇంటికి ఇవ్వడానికి వీలు లేదని అదనపు కలెక్టర్ స్పష్టం చేశారు. కొనుగోలు కేంద్రాలలో గన్ని బ్యాగుల స్టాక్ ఎప్పటి కప్పుడు పరిశీలించాలని, 48 గంటల ముందు సమాచారం అందిస్తేనే సకాలంలో గన్ని బ్యాగులు కొనుగోలు కేంద్రాలకు అందించేందుకు వీలు ఉంటుందని అదనపు కలెక్టర్ అన్నారు. తేమ యంత్రాలు పని చేయని పక్షంలో వాపస్ చేయాలని అన్నారు. టార్పాలిన్ కవర్ లు పూర్తి స్థాయిలో అందుబాటులో పెట్టుకోవాలని అన్నారు. కొనుగోలు చేసిన ధాన్యం వివరాలు ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. జిల్లా ఉద్యానవన శాఖ అధికారి మధుసూదన్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ పంట సాగు వల్ల రైతులకు ఆదాయం పెరిగి జీవన ప్రమాణాలు మెరుగవుతాయని, రాష్ట్రంలో 10 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ పంటల సాగు జరగాలని లక్ష్యంతో బ్రాండ్ అంబాసిడర్ లాగా వ్యవసాయ శాఖ మంత్రి పని చేస్తున్నారని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఆయిల్ పామ్ పంట ప్రస్తుత సంవత్సరం విస్తరణ చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. రైతులకు అవసరమైన ఆయిల్ పామ్ మొక్కలు అందిస్తూ పంట ప్రభుత్వం నిర్ణయించిన ధరకు కొనుగోలు చేసేందుకు ప్రైవేట్ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వరి, మక్క పత్తి, మిర్చి వంటి పంటల కంటే ఆయిల్ పామ్ సాగు అధికంగా లాభాలు ఉంటాయని అన్నారు. ఎకరం ఆయిల్ పామ్ పంటకు 51 వేల రూపాయల రాయితీ ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. రాబోయే 30 సంవత్సరాల పాటు ఈ పంటకు భారీ డిమాండ్ ఉంటుందని, ఆయిల్ పామ్ పంట ప్రాముఖ్యత గురించి రైతులకు విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ప్రస్తుత గ్రామీణ ప్రాంతంలో కోతుల సమస్య తీవ్రంగా ఉందని, కూరగాయలు, పండ్ల పంటలను కోతులు నష్టం చేస్తున్నాయని, ఆయిల్ పామ్ పంటకు కోతుల సమస్య, ప్రకృతి వైపరీత్యాల సమస్య ఉండదని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, డీసీఓ గంగాధర్, సెరికల్చర్ డిడి ముత్యాలు, ప్యాక్ సెక్రెటరీస్, హార్టికల్చర్ అధికారులు, హార్టికల్చర్ ఎక్స్టెన్షన్ అధికారులు, ఫీల్డ్ కన్సల్టెంట్ ఆఫీసర్, సంబంధిత అధికారులు, తెలంగాణ ఆయిల్ ఫెడ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు. జిల్లా పౌరసంబంధాల అధికారి కార్యాలయం, ఖమ్మంచే జారీ చేయనైనది.




# డ్రైనేజ్ కాలువను శుభ్రం చేయించిన మున్సిపల్ కమిషనర్

**చౌటుప్పల్.నవంబర్ 06. క్రైమ్ మిర్రర్ :** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని గాంధీ పార్క్ నుండి సర్వీస్ రోడ్ లోని మురుగునీటి కాలువలను మున్సిపల్ కమిషనర్ జి వెంకట్రామ్ రెడ్డి మున్సిపల్ సిబ్బందితో శుభ్రం చేయించారు. చౌటుప్పల్ పట్టణం నందు పురాతనమైనదిగా ప్రధానమైన మురుగు కాలువ గాంధీ పార్క్ నుండి వెల్కం హోటల్ మీదుగా హైవే రోడ్, తంగళ్ళపల్లి రోడ్,ప్రజా మరుగుదొడ్ల వరకు నిర్మించబడి ఉన్నదని డ్రైనేజ్ కాలువలలో ప్రధానంగా ఇసుక,ప్లాస్టిక్ కవర్లు, బాటిల్స్, చెత్త చెదారము పేరుకుపోయి నీరు ప్రవహించకుండా ఆగిపోయినదని వీటిని నీటి ప్రవాహానికి అడ్డంకిగా భావించి శుభ్రం చేయించడం జరిగిందని కమిషనర్ తెలియజేశారు. మున్సిపల్ సిబ్బంది గత మూడు రోజుల నుంచి డ్రైనేజ్ కాలువలను శుభ్రం చేయడంలో అవిశ్రాంతంగా పనిచేసి కాలువలో ఇరుక్కుపోయిన ప్లాస్టిక్ బాటిల్స్, ప్లాస్టిక్ జబ్బులు క్యాన్లు, చెత్తాచెదారం తొలగించి యధావిధిగా నీళ్లు పోయేలాగా చేయడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కమిషనర్ ఈ పనులను పర్యవేక్షిస్తూ పాత నాాలాలపైన పెద్దవి మ్యాన్ హోల్స్ నిర్మించవలసిందిగా వర్క్ ఇన్స్పెక్టర్కు ను ఆదేశించారు. అలాగే చెత్తను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాల్సిందిగా సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ హనుమాన్ ప్రసాద్, పర్యావరణ ఇంజనీర్ రేణు కుమార్, వర్క్ ఇన్స్పెక్టర్ సంతోష్, జవాన్ అంజయ్య,సిబ్బంది రాములు, బుచ్చమ్మ ,శంకరయ్య, చంద్రయ్య లు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి మిత్ర ఫౌండేషన్ ఆర్థిక భరోసా

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** పట్టణంలోని బలరాం నగర్ కి చెందిన గోరటి రాధిక అనే మహిళ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. ఈమెకు ఇద్దరు చిన్న పిల్లలు ఉన్నారు. ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రమే ఉండటంతో ఫౌండేషన్ సభ్యులు గురువారం కుటుంబ సభ్యులను పరామర్శించి తక్షణ ఆర్థిక సాయంగా రూ. 5వేలు అందజేశారు. సమాజంలోని ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు అండగా నిలవడం మిత్ర ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని ఫౌండేషన్ అధ్యక్షుడు శ్రీకాంత్ అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో నడుస్తున్న "మిత్ర విద్యా భరోసా" కార్యక్రమం ద్వారా రాధిక యొక్క పిల్లల విద్యా భవిష్యత్తుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మిత్ర ఫౌండేషన్ ఉపాధ్యక్షులు రావుఫ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దేవర్ల మహేష్, సభ్యులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే ఆందోళన బాట తప్పదు

**టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సమావేశం స్పష్టం**



**శంకర్ పల్లి నవంబర్ 06:** గత ప్రభుత్వం మాదిరిగానే, ప్రస్తుత ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను విస్మరిస్తే రాష్ట్ర వ్యాపితంగా ఆందోళన బాట తప్పదని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం (టీయూడబ్ల్యూజే) స్పష్టం చేసింది. గురువారం నాడు శంకర్ పల్లి మండలంలోని పొద్దటూరులో ప్రగతి రిసార్ట్స్ లో యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశంలో, జర్నలిస్టుల ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారంలో ప్రభుత్వం నుండి జరుగుతున్న జాప్యంపై కార్యవర్గం సుదీర్ఘంగా చర్చించింది. ప్రస్తుత ప్రభుత్వం అధికారాన్ని చేపట్టి దాదాపు రెండేళ్లు కావస్తున్నా, జర్నలిస్టుల సమస్యల పరిష్కారంపై దృష్టి సారించక పోవడం విచారకరమని సమావేశం అభిప్రాయపడింది. గత ప్రభుత్వం ఇలాంటి వైఖరినే అనుసరిస్తే గల్లీ నుండి ఢిల్లీ దాక తమ సంఘం లెక్కలేనన్ని ఉద్యమాలు చేపట్టిన విషయాన్ని సమావేశం గుర్తుచేసింది. జర్నలిస్టుల ప్రధాన సమస్యలైన ఇంటి స్థలాలు, ఆరోగ్య పథకం, అక్రిడిటేషన్ కార్డుల జారీ ప్రక్రియను వీలైనంత తొందరలో పరిష్కరించాలని సమావేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ అంశంపై ఐజేయు జాతీయ అధ్యక్షులు, మీడియా అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. ఇప్పటికే ఉన్నత స్థాయి సమావేశాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి చర్చించినట్లు ఆయన స్పష్టం చేసారు. ఫిబ్రవరి మాసం మొదటి వారంలో విజయవాడలో జరగనున్న ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ (ఐజేయు) జాతీయ ప్లీనరీని విజయవంతం చేసేందుకు సన్నాహాలు ప్రారంభమైనట్లు శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అయితే ఈ ప్లీనరీ సందర్భంలో జనవరి మాసంలో రాష్ట్రంలో హైదరాబాద్, వరంగల్, కరీంనగర్ కేంద్రాల్లో సదస్సులు నిర్వహించేందుకు సమావేశం నిర్ణయించింది. మహాసభలు పెండింగులో ఉన్న జిల్లాల్లో జనవరి మొదటి వారంలోపు వాటిని పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది. యూనియన్ నియమించిన ఆయా సబ్ కమిటీల సమావేశాలను త్వరలో నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఇటీవల జరిగిన హైదరాబాద్ ప్రెస్ క్లబ్ కార్యవర్గ ఎన్నికల్లో ఫ్రెండ్స్ ప్యానెల్ కు మద్దతు పలికి, ప్యానెల్ గెలుపు కోసం శ్రమించిన రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీతో పాటు ఇతర నాయకులను కార్యవర్గం అభినందించింది. అలాగే ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గానికి సమావేశం శుభాకాంక్షలు తెలిపింది. గత కార్యవర్గ సమావేశం తర్వాత యూనియన్ చేపట్టిన వివిధ కార్యక్రమాలపై రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే. రాంనారాయణ నివేదిక సమర్పించారు. ఇటీవలి కాలంలో రాష్ట్రంలో అకాల మరణం చెందిన 16మంది జర్నలిస్టులకు సమావేశం నివాళి అర్పిస్తూ, సంతాప సూచికగా మౌనం పాటించింది. రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశానికి ఆతిథ్యం ఇచ్చిన రంగారెడ్డి జిల్లా శాఖను సమావేశం కృతజ్ఞతలు తెలిపింది. ఈ సమావేశంలో ఐజేయు జాతీయ మాజీ అధ్యక్షులు, స్టీరింగ్ కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, ఎం.ఏ. మాజీద్, జాతీయ కార్యదర్శి వై. నరేందర్ రెడ్డి, జాతీయ కార్యవర్గ సభ్యులు కల్లూరి సత్యనారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. సంపత్ కుమార్, గాడిపల్లి మధు గౌడ్, కార్యదర్శులు కొంపల్లి శ్రీకాంత్ రెడ్డి, జి. మధు గౌడ్, కోశాధికారి మోతె వెంకట్ రెడ్డి, రాష్ట్ర చిన్న, మధ్యతరగతి పత్రికల సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు యూసుఫ్ బాబు, అశోక్ లతో పాటు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, 30 జిల్లాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఫతేనగర్‌లో వైభవంగా శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి పునఃప్రతిష్ఠ

**ఉత్సవ ఊరేగింపు, స్వంత ఖర్చుతో మహోత్సవాన్ని ఘనతపరిచిన దాత కంచి మహేందర్**



**బాలానగర్, నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం, ఫతేనగర్ పైప్‌లైన్ రోడ్ పరిధిలోని శ్రీ శ్రీ సంతోషిమాత, అయ్యప్ప స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న జీర్ణోద్ధారణ పునఃప్రతిష్ఠ మహోత్సవాలు భాగంగా బుధవారం సాయంత్రం దేవతల అలంకార రథయాత్ర ఊరేగింపు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి దాతగా, నిర్వాహకుడిగా వ్యవహరిస్తున్న కంచి మహేందర్ స్వయంగా అన్ని ఏర్పాట్లను తానే భరించడం విశేషం. భక్తుల సౌకర్యం కోసం బాధ్యతను తీసుకుని ఏ విషయంలోనూ రాజీ పడకపోవడం స్థానికంగా ప్రశంసల పర్వాన్ని తెచ్చింది. డప్పులు, భజన బృందాలు, మేళ తాళ ధ్వనులతో కూడిన ఈ పర్యటనలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని అయ్యప్ప స్వామికు ప్రత్యేక పూజలు చేశారు. రథంపై వివిధ అలంకార విరాజనలు భక్తులను ఆకట్టుకున్నాయి. వీధి వీధి భక్తులతో కిక్కిరిసిపోయింది. దేవాలయం అభివృద్ధి కోసం ఎలాంటి సహాయం అవసరమైనా ముందుండే మహేందర్ పట్ల స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఈ సేవా కార్యక్రమం చేయడం ఆనందంగా ఉంది భావోద్వేగంగా గుర్తైన కంచి మహేందర్ జీర్ణోద్ధారణ పనులు పూర్తయ్యాక పునఃప్రతిష్ఠ కార్యక్రమాలు కూడా మరింత వైభవంగా చేయనున్నట్టు కమిటీ సభ్యులు తెలిపారు. భక్తి, సేవ, సనాతన సంప్రదాయాల సమ్మేళనంగా సాగిన ఈ పునఃప్రతిష్ఠ మహోత్సవ ఊరేగింపు ఫతేనగర్‌కు కొత్త ఊపునిచ్చింది. భక్తి కార్యక్రమాలలో ముందుండి ఇలాంటి సేవలు అందిస్తున్న దాత కంచి మహేందర్ సేవా తపస్ఫూర్తి ఎప్పటికీ నిలిచిపోతుంది.

# టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం.

**కూకట్ పల్లి, నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం ఎన్ కె ఎన్ ఆర్ గార్డెన్ లో ఏర్పాటు చేసిన మహబూబ్ నగర్ జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గ వాసుల ఆత్మీయ సమావేశానికి హాజరైన టీపీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర పర్యాటక, ఎక్సైజ్, సాంస్కృతిక, పురావస్తుశాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ను టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పోకుండా కలిశారు.



# సైబర్ మోసాలపై విద్యార్థులకు అవగాహన కల్పించిన కూకట్ పల్లి సీఐ కె వి సుబ్బారావు





**కూకట్ పల్లి, నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** సైబర్ జాగరూక్త దివస్ సందర్భంగా కూకట్‌పల్లిలోని సౌత్ ఇండియా షాపింగ్ మాల్ వెనుక ఉన్న అవినాష్ కళాశాలలో సైబర్ మోసాల పై కూకట్ పల్లి సీఐ సుబ్బారావు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. వివిధ రకాల సైబర్ నేరాలు, ఆన్‌లైన్ భద్రతను నిర్ధారించడానికి నివారణ చర్యల గురించి విద్యార్థులకు సిబ్బంది అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశం సైబర్ అవగాహన యొక్క ప్రాముఖ్యత, సురక్షితమైన డిజిటల్ పద్ధతులు, బాధ్యతాయుతమైన ఇంటర్నెట్ వినియోగం యొక్క పాత్రను సిఐ సుబ్బారావు నొక్కిచెప్పారు. సురక్షితమైన సైబర్ అలవాట్లపై అంతర్దృష్టిని పొందడానికి విద్యార్థులు చురుకుగా పాల్గొని అధికారులతో సంభాషించారు.

# అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి

**అల్విన్ కాలనీ డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్**

**కూకట్ పల్లి, నవంబర్ 06 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శంషిగూడ లోని అయ్యప్ప దేవాలయంలో బుధవారం సాయంత్రం జోగిపేట భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి పడి పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ హాజరై అయ్యప్ప స్వాములతో కలిసి పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో డివిజన్ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో సుఖంగా ఉండాలని కోరుకున్నట్లు తెలియజేశారు. కార్యక్రమంలో కాశినాథ్ యాదవ్, లింగం, అంజయ్య యాదవ్, బాలరాజు, రాము తదితరులు పాల్గొన్నారు.



# ఈగల దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి.



**ఇందల్వాయి, (క్రైమ్ మిర్రర్):** ఇందల్వాయి డిచ్పల్లి మండల కేంద్రాల్లో వ్యాధులపై అవగాహన కలిగించిన జిల్లా మలేరియా అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ ఆశా కార్యకర్తల నెల వారి సమీక్ష సమావేశం లో మాట్లాడుతూ ఈ నెల కీటక జనిత వ్యాదుల గురించి మాట్లాడుతూ ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, జ్వరమునకు సంబంధించి రక్త పరీక్షలు కూడా చేయాలని, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, సీజనల్ వ్యాధులలో ఈగలు, దోమల వల్ల కలిగే వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలని,దోమల వల్ల కలిగే వ్యాధులైన మలేరియా డెంగ్యూ,చికున్ గున్యా,ఫైలేరియా, మెదడు వాపు లాంటి వ్యాధులు అరికట్టడానికి పరిసరాల పరిశుభ్రత పాటించాలని ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించాలని,100 ఇండ్ల చుట్టూ గల పరిసర ప్రాంతాలలో డెమో పాస్ స్ప్రే చేయాలని,. ఇంటింటికి జ్వరం సర్వే ఆశా కార్యకర్తలచే నిర్వహించలని, ప్రతి శు క్రవారం నిర్వహించే ఇంటింటి కార్యక్రమం యొక్క ముందస్తు ప్రణాళికలను సిద్ధంగా ఉంచుకోవాలని, లార్వా నివారణ కొరకు వాడే టెమోఫాస్ ను అందుబాటులో ఉంచుకోవాలని, డెంగ్యూ కేసు వచ్చిన గ్రామంలో నాలుగు వారాలపాటు ఇంటింటికి తిరిగి నీరు నిలవగల ప్రాంతాలను గుర్తించాలని, ఆహారం ఆరోగ్యం వాష్ చేతులు కడుక్కునే పద్ధతి ల గురించి వివరించడం జరిగింది. మనం తీసుకునే ఆహారాన్ని బట్టి మన ఆరోగ్యం ఉంటుందని అన్ని విటమిన్లు కలిగిన తాజా ఆకుకూరలు కూరగాయలు చిక్కుడు జాతుల గింజలు మొలకెత్తిన విత్తనాలు నారింజ, నిమ్మ విటమిన్ సీ కలిగిన పదార్థాలు, విటమిన్ డి కొరకు ఉదయం సాయంత్రం వేళ సూర్యరశ్మీ తగిలేలా వ్యాయామం చేయాలని, కాల్షియం అధిక మోతాదులో గల పాలు గుడ్లు తీసుకోవాలని, రక్తహీనతతో బాధపడుతున్న మహిళలు అయితే మునగ ఆకు,బెల్లం పట్టీలు,తాజా ఆకుకూరలు, క్యారెట్లు, బీట్రూట్ లు అధికంగా తీసుకోవాలని తెలిపారు. మరియు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవము అయ్యేలా అందరిని ప్రోత్సహించాలని, సాధారణ ప్రసవానికి ప్రోత్సహించాలని సాధారణ ప్రసవము, శస్త్ర చికిత్స మధ్య తేడాలను తెలపాలని వివరించారు. సాధారణ ప్రసవం వలన కలిగే లాభాలు శస్త్రచికిత్స వలన కలిగే నష్టాలను ప్రజలకు వివరించాలని తెలిపారు. మరుగుదొడ్డి వాడిన తర్వాత ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని చేతులు కడుక్కునే పద్ధతులు ఆరు రకాల పద్ధతులు వాడాలని తెలిపారు. చేతులు శుభ్రంగా కడుక్కోనట్లయితే చేతుల ద్వారా నులిపురుగులు శరీరంలోకి ప్రవేశించి మనం తీసుకున్న ఆహారము నులిపురుగులు తినడం వల్ల పోషకాహారం లోపం మరియు రక్తహీనత వస్తుందని వివరించారు. దంపుడు బియ్యం తీసుకోవడం ద్వారా విటమిన్ బి కాంప్లెక్స్ అధికంగా లభిస్తుందని పాలిష్ బియ్యం వాడరాదని తెలిపారు. సూర్యోదయానికంటే ముందే నిద్రలేచి సాధారణ వ్యాయామం నడక మంచి అలవాట్లు నేర్చుకోవడం ద్వారా మంచి ఆరోగ్యాన్ని పొందవచ్చుని వివరించారు. ప్రతి గర్భిణీ స్త్రీ ఆరోగ్యంగా ఉండటానికి వ్యాయామం చేయాలనీ సూచించారు. మానసిక శారీరక ఆరోగ్యం కొరకు ఖచ్చితంగా శారీరక శ్రమ చేయాలని తెలిపారు. సాధారణ ప్రసవం కొరకు తగిన యోగ చేయాలని గర్భిణీ స్త్రీ లచే చేయించారు. గర్భిణీ స్త్రీ లు పౌష్టికాహారం తీసుకోవాలి. తాజా ఆకుకూరలు, కూరగాయలు, గుడ్లు, పాలు తీసుకోవాలి. ఐరన్ ఫోలికాసిడ్ మాత్రలు వేసుకోవాలని తెలిపారు. ఆశా కార్యకర్తలు ఖచ్చితంగా గర్భిణీ స్త్రీ లచే ఐరన్ ఫోలిక్ ఆసిడ్ మాత్రలు తినిపించాలని తెలిపారు. ప్రతి సోమవారం, మంగళవారం అమ్మఒడి ని ఉపయోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యధికారి డా %శ్రీశ్రీ% షారోన్ షైని క్రిస్టినా, జిల్లా ఆరోగ్య భోధకులు స్వామి సులోచన,మండల ఆరోగ్య విస్తరణ అధికారి వై.శంకర్ , ఆరోగ్య పర్యవేక్షకులు అక్బర్ అలీ, దేవపాలం, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు



# ప్రజా జ్యోతి వార్తకు స్పందించిన జిల్లా అధ్యక్షులు కులా చారి దినేష్.

**భారీ వర్షాలతో తెగిన ఆర్ అండ్ బి రోడ్డుకు మరమ్మతులు చేసిన మండల నాయకులు**

**ఇందల్వాయి (క్రైమ్ మిర్రర్):** ఇందల్వవాయి నుండి ధర్పల్లి వెళ్లే రోడ్డు మార్గంలో భారీ వర్షాల నేపథ్యంలో ఆగస్టు 27 వ తారీఖున బిటి రోడ్డు తెగిన విషయం తెలిసిందే.బుధవారం బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ కుమార్,మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ ఆధ్వర్యంలో మోరం వేసి జెసిబి లతో చదును చేశారు.తెగిన రోడ్డుతో ప్రయాణిక ప్రజలకు రాకపోకలకు తీవ్ర ముప్పు ఉండడంతో తమ పార్టీ ఆధ్వర్యంలో రోడ్డుకు మరమ్మత్తులు చేశామని అన్నారు.చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగినందున ఒకే ఇంటిలో ముగ్గురు అక్క చెల్లెలు చనిపోవడం చాలా బాధాకరమన్నారు.అలాంటి సంఘటనలు జరగకుండా తమ పార్టీ ద్వారా ఈ తెగిన రోడ్డుకు మరమాత్తులు చేయడం జరిగిందని బిజెపి జిల్లా అధ్యక్షులు కులాచారి దినేష్ తెలిపారు.ప్రస్తుత ఎమ్మెల్యే రేకులపల్లి భూపతిరెడ్డి ఇదే రోడ్డు మార్గం నుండి దాదాపు 20, సార్లు ప్రయాణం చేశారని కానీ ఇప్పటికీ పట్టించుకున్న పాపాన పోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.మరోపక్క జిల్లా కలెక్టర్ సైతం మూడు నాలుగు సార్లు ఇదే రోడ్డు మార్గంలో ధర్పల్లి ప్రాంతానికి వెల్లినట్లు తెలిపారు. వెంటనే సంబంధిత జిల్లా కలెక్టర్కు ఆర్ అండ్ బి వాళ్లతో ఫోన్లో మాట్లాడారు ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ మాజీ మండల అధ్యక్షులు నాయుడు రాజన్న శ్రావణ్ జగత్ సింగ్ మండే అశోక్. పాడి తండా అశోక్. పార్టీ తండా మైపాల్ నాయక్. రాజుతదితరులు పాల్గొన్నారు

# రగ్బీ రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిరికొండ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు

**నిజామాబాద్ (క్రైమ్ మిర్రర్):** నిజామాబాద్ రూరల్ సిరికొండ ప్రభుత్వ పాఠశాల జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు రగ్బీ అండర్ 17 రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని పిడి అబ్బయ్య గురువారం తెలిపారు. నవంబర్ 4న కామారెడ్డి లో జిల్లా స్థాయి రగ్బీ అండర్ 17 సెలక్షన్ లో సిరికొండ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనపరచిన జి మని చరణ్, స్పందన, లహరి, దీపిక ప్రణవి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 22 11 2025 మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ లో జరిగే రాష్ట్రస్థాయి టోర్నమెంట్ లో పాల్గొనున్నారు. రాష్ట్రస్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి ఎదగాలని ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ ఆకాంక్షించారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయుడు సతీష్ గౌడ్ పిడి అబ్బయ్య ఉపాధ్యాయ బృందం విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న ఆయిల్ ఫామ్ పంటవైపు రైతులు మొగ్గు చూపాలి





**ఆరుతడి పంటలైన మొక్కజొన్న జొన్న రైతులు సాగు చేసుకోవాలి**

**జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్**

**నిజామాబాద్ రూరల్: (క్రైమ్ మిర్రర్):** జామాబాద్ రూరల్ సిరికొండ మండలంలో గురువారం జిల్లా వ్యవసాయ అధికారి మేకల గోవింద్ వద్ద కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. అనంతరం కొండూరు గ్రామంలో రైతులతో మాట్లాడుతూ.. రైతులు వరి ధాన్యాన్ని 17 శాతం తేమ కన్నా తక్కువగా వచ్చేవరకు వడ్లను ఆరబెట్టుకొని పొలుశాతం తక్కువ ఉండడానికి చెన్ని పట్టి వరి కొనుగోలు కేంద్రానికి తీసుకురావాలని సూచించారు. వాతావరణ పరిస్థితులను బట్టి రైతులు టార్పాలిన్ అందుబాటులో ఉంచుకొని వడ్లు తడవకుండా కప్పుకోవాలని తెలిపారు. సిరికొండ మండలంలో అధికంగా వరి పంట సాగు చేయడం జరుగుతుంది. వరి పంట కు బదులుగా ప్రత్యామ్నాయంగా ఆరతడి పంటలైన మొక్కజొన్న, జొన్న పంటలకు గాని ప్రభుత్వం సబ్సిడీ ఇస్తున్న ఆయిల్ ఫామ్ పంట వైపు మొగ్గు చూపాలని రైతులకు సూచించారు.

# బాల్య వివాహాల వల్ల తీవ్ర పరి ణామాలు

**శిక్షణ కలెక్టర్ సలోని చాబ్రా**

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** బాల్య వివాహాల కారణంగా తీవ్ర పరిణామాలు ఎదురవు తాయని, ఆరోగ్యం, విద్య, సామాజికపరంగా నష్టపోయే ప్ర మాదం ఉందని శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర అన్నారు. బాల్య వివాహ రహిత తెలంగాణ కా ర్యక్రమంలో భాగంగా గురువా రం ఏర్పాటు చేసిన అవగాహ న సదస్సులో ఆమె పాల్గొన్నా రు. మహిళా, శిశు సంక్షేమ, వి కలాంగుల వయో వృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహం చట్టం, బాల్య వివాహం వల్ల కలిగే నష్టాలు, అత్య వసర టోల్-ఫ్రీ నంబర్ల గురించి అవగాహన స్థానిక ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో అవగాహనా కార్యక్రమాన్ని ఏ ర్పాటు చేశారు. అనంతరం ష్యూర్ ఎన్జీవో ఆధ్వర్యంలో చే పడుతున్న కార్యక్రమాలకు సం బంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. పోస్టర్లను స్కూ ల్ గోడలపై అతికించారు. ఈ మేరకు శిక్షణ కలెక్టర్ సలోని చాబ్ర మాట్లాడుతూ బాల్య వి వాహాలను నియంత్రించడానికి ప్రతి ఒక్కరు బాధ్యతగా




మెల గాలని అన్నారు. అత్యవసర పరిస్థితుల్లో 1098, 181, 100 నంబర్లకు తక్షణ సమాచారం అందించాలన్నారు. పాఠశాల లో డ్రాప్ అవుట్ అయిన విద్యార్థుల తల్లిదండ్రుల తో సమ న్వయం చేసుకుంటూ వారి వి ద్యను కొనసాగించేలా సహా యం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధి కారి మిల్కా, పాఠశాల హెడ్మా స్టర్ సాజీల బేగం, డిస్ట్రిక్ట్ మి షన్ కో-ఆర్డినేటర్ యశోద, డి సిపిఓ రాజేంద్ర ప్రసాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేటర్ లావణ్య, చైల్డ్ లైన్ కో-ఆర్డినేటర్ సతీష్, ష్యూర్ ఎన్ జి ఓ కో ఆర్డినేటర్ వినోద్, సిబ్బంది సౌజన్య తది తరులు పాల్గొన్నారు.

# ఘణంగా భేటీ బచావో, భేటీ ప డావో

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** బాల్య వివాహ రహిత తెలంగాణ సాధనలో భాగంగా జిల్లా మహిళా, శిశు సంక్షేమ, వికలాంగుల, వయోవృద్ధుల సంక్షే మ శాఖ ఆధ్వర్యంలో నెలరోజులపాటు (నవంబర్ 1 నుంచి డిసెంబర్ 1 వరకు) ప్రత్యేక అ వగాహన కార్యక్రమాలు జిల్లా లో ప్రారంభమయ్యాయి. బేటి బచావో%-%బేటి పాడావో కార్య క్రమం భాగంగా గురువారం స్థానిక భుక్తాపూర్ ప్రభుత్వ బాలికల పాఠశాలలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన శిక్ష ణ కలెక్టర్ సలోని చాబ్ర మాట్లా డుతూ, బాల్య వివాహాల ని ర్మూలనకు కఠిన చర్యలు తీసు కోవాల్సిన అవసరం ఉందన్నా రు. చిన్నారి యొక్క శారీరక, మానసిక ఎదుగుదలకు బాల్య వివాహం పెద్ద అడ్డంకిగా మా రుతుందని, తక్కువ వయసులో వివాహం వల్ల విద్యా అవ కాశాలు కోల్పోయే ప్రమాదం ఉందని, విద్యార్థులకు వివరిం చారు. బాల్య వివాహం చట్టరిత్యా నేరమని, దీన్ని అరికట్ట డం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయు లు, గ్రామస్థాయి కమిటీలు బా ల్య వివాహాల నివారణలో కీల కపాత్ర పోషించాలని సూచిం చారు. ముఖ్యంగా పాఠశాలలు తమ పరిధిలోని డ్రాప్అవుట్ విద్యార్థులను గుర్తించి, తల్లి దం డ్రులతో మాట్లాడి తిరిగి విద్యలోకి తీసుకురావడం అ త్యంత అవసరమని తెలి పారు. ఏదైనా బాల్య వివాహం సమాచారం తెలిసిన వెంటనే




బాలల రక్షణ కోసం 1098, మ హిళల భద్రత కోసం 181, అ త్యవసర పరిస్థితుల్లో 100 నం బర్లను సంప్రదించాలని సూ చించారు. విద్యార్థులు చదువు లో రాణించి, ఇతరులకు ఆద ర్శంగా నిలవాలని ఆమె ఆకాంక్షించారు. బాల్య వివాహాలను అరికట్టేందుకు సమాజంలో అవగాహన కల్పించే బాధ్యత కూ డా విద్యార్థుల దే అని ప్రోత్స హించారు. అనంతరం అధి కారులు, విద్యార్థులతో కలిసి ఆమె బాల్య వివాహ రహిత తెలంగాణ ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ప్రధానోపా ధ్యాయులు సాజీల బేగం, అధి కారులు యశోద, రాజేంద్ర ప్ర సాద్, సఖి కేంద్రం అడ్మినిస్ట్రేట ర్ లావణ్య, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రైతులకి శాపంగా మారిన సీసీఐ

**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వం ఆధీనంలో ఉ న్న సిసిఐ రైతులకు మేలు చే యాల్సింది పోయి సిసిఐ ఒక శాపంగా మారిందని ప్రభుత్వం విధించిన నిబంధనలు తక్షణ మే సడలింపు ఇవ్వాలని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షు డు సంగెపు బొర్రన్న డిమాండ్ చేశారు. గురువారంఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని మార్కెట్ యార్డ్ కి రైతులు తీసుకొచ్చిన పత్తి రైతులతో మాట్లాడుతూ రైతులు ఆవేదనను అర్థం చేసుకోకుండా సీసీఐ పెట్టిన నిబంధ నలు రైతుల ను తీవ్ర మనోవేద నకు గురి అవుతున్నాయని, స్లాట్ బుకింగ్, ఒక ఎకరాకి 7 క్వింటాల్ వరకే కొనుగోలు చే స్తామని అనడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతు న్నారని రైతు స్వరాజ్య వేదిక జిల్లా అధ్యక్షులు సంగెపు బొర్ర న్నవాపోయారు. కేంద్ర ప్రభు త్వము పరిధిలోనున్న సీసీఐ కొనుగోలు చేయాలనే నిబంధ నతో రైతులకి అతి తీవ్రంగా నష్టం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ అధీనంలో ఉన్న సీసీఐ నిబంధన సడలింపు లేకపో వడంతో ఆదిలాబాద్ జిల్లా కేం ద్రంలోగత నెల 27-10-25 నుండి 04-11-25 వరకు సీసీ ఐ కొనుగోలు చేసిందని,రైతుల సంఖ్య 412 మంది నుండి కేవ లం 7961.40 క్వింటాళ్ళు కొ నుగోలు చేస్తే, అదే ప్రయివేట్ వ్యాపారస్తులు 839 మంది నుండి 14937.83 క్వింటాళ్ళు కొనుగోలు చేసింది అంటే సీసీ ఐ నిబంధనలు ఉండడం ద్వా రానే అని, గత్యంతరం లేక ప్రయివేట్ వ్యాపారస్తులకు అ మ్ముకోవలసిన దుస్థితి ఏర్పడిందని ఆయన అన్నారు.





# వ్యవసాయ శాఖ డైరెక్టర్ ను కలిసిన ముధోల్ ఎమ్మెల్యే

**ఆదిలాబాద్ బ్యూరో, (క్రైమ్ మిర్రర్):** వ్యవసాయ శాఖ డైరెక్టర్ కమీ షనర్ డాక్టర్ బి. గోపిని ముధో ల్ ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ హైదరాబాద్ లోని కమి షనరేట్ కార్యాలయంలో గురు వారం కలిశారు. రబీ సీజన్ లో రైతాంగానికి యూరియా కొరత రాకుండా చూడాలని కోరారు. నియోజకవర్గంలో ఖాళీగా ఉ న్న మండల వ్యవసాయ విస్తీర్ణ అధికారుల పోస్టులను నియ మించాలన్నారు. తమ పంట ను అమ్ముకోవడానికి కౌలు రైతులు ఇబ్బందులు పడుతు న్నారని, వారికి వ్యవసాయ శా ఖ ద్వారా ధ్రువీకరణ పత్రాలు అందజేసి కౌలు రైతుల పేరిట పంట కోనేలా చర్యలు చేపట్టా లన్నారు. భారీ వర్షాలతో ని యోజకవర్గంలో అపార పంట నష్టంజరిగిందన్నారు. ప్రభుత్వం ద్వారా ఆదు కునేందుకు చ ర్య లు చేపట్టాలన్నారు. ఎమ్మెల్యే వెంట సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ బాబు ఉన్నారు.

# దివంగత తన్నీరు సత్యనారా యణ దశ దిన కర్మకు హాజరైన కుస్రం నీలాదేవి



**ఆదిలాబాద్ (క్రైమ్ మిర్రర్):** :మాజీ మంత్రి సిద్ధిపేట శాసన సభ్యులు తన్నీరు హరీష్ రావు తండ్రి దివంగత సత్యనారాయ ణ దశదిన కర్మకు తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ స భ్యురాలు కుస్రం నీలాదేవి హాజరయ్యారు. ఈ సందర్భంగా సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళు లర్పించారు. ఈ కార్యక్ర మం లో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ,ఎస్టీ కమిషన్ సభ్యురాలు కుస్రం నీ లాదేవి తో పాటు సర్పేసోంబా యి, నారాయణ, పెందుర్ లక్ష్మ ణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# అడెల్లి లో మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొన్న మండల నాయకులు



**లక్ష్మణ చాంద, (క్రైమ్ మిర్రర్):** అడెల్లి లో నూతనంగా నిర్మించిన ఆలయం లోని శ్రీ మహా పోచమ్మ అమ్మవారి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి గురువారం రోజున లక్ష్మణ చాంద మండల నాయకులు హాజరై అమ్మవారిని దర్శించుకొని పూజా కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం డిసిసి అధ్యక్షులు కూచాడి శ్రీహరి రావు ఆధ్వర్యంలో అడెల్లి పోచమ్మ తల్లి సన్నిధిలో నిర్వహించిన అన్నదానంలో పాల్గొని అమ్మవారి తీర్థ నైవేద్యాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఓడ్నాల రాజేశ్వర్, ఏఎంసి వైస్ చైర్మన్ ఈటల శ్రీనివాస్, మండల నాయకులు మాజీ ఎంపీపీ కొండ్ర నరేష్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ బొజ్జ అశోక్, శేఖర్, బుర్క ముత్యం, మల్లేష్, పోశెట్టి, కాంగ్రెస్ పార్టీ మండల కార్యకర్తలు హాజరై అమ్మవారిని దర్శించుకుని అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు.